
# అన్నీ కుదిరి ఆశ్రయం కుదరని పడుచుజంట గుండె గుసగుసలు




*(గత సంచిక తరువాయి)*

అయితే ఒక్క క్షణమయినా తనచూపు మరల్చుకోకుండా, ఆమె ముఖంలో కదులుతున్న భావాల్ని గమనించసాగేడు. అతనలా చూస్తూ మెల్లగా మాట్లాడటం సునీతకి బాగానేవుంది. అటూ ఇటూ ఎవరయినా తమ వయిపే చూస్తున్నారేమోనని అనుమానంతో సిగ్గేసింది.

ఇద్దరూ కాఫీ తాగటం అయ్యాక అతను "అలా బయట కాస్తదూరం నడుద్దాం పదండి" అనేసరికి రిలీఫ్‌గా ఫీలయింది.

"చూడండి. మీకు వేరే అర్జెంట్ పనేమి లేకపోతే, లాల్‌బాగ్‌కి వెళదాం. ఒక్క అరగంట కూచుని వెళ్ళండి చాలు" అని అర్థిస్తున్నట్లుగా అడిగాడు.

కాదనలేకపోయింది సునీత. అసలు తనేం చేస్తోందో, ఏం మాట్లాడుతోందో కూడా ఆమె బుర్ర ఆలోచించటం మానేసి చాలా సేపయింది.

సరే నన్నట్లు తల వూపింది.

చెప్పలేనంత సంతోషం వేసింది రాజారాంకి. ఎక్కువ ఆలస్యంచేస్తే, ఎక్కడ మళ్ళీ మనసు మార్చుకుంటుందోనని. "పదండి. అవతల ఆటో వుంది." ఆమె చేయి పుచ్చుకుని రోడ్డు క్రాస్ చేయించాడు గబగబా. ఆటోలో వున్నంతసేపూ, దిగాక చాలా సేపూ ఆమె చేయి అలా రాజారాం చేతిలోనే వుంది.

సునీతకోసం ఎదురుచూస్తూ నిలుచుని వున్నాడు రాజారాం ఆమెని చూడని ఒక్కో రోజూ ఒక యుగంలా గడిచింది. ఎప్పుడెప్పుడు తనని చూస్తానా అని ఆత్రతగా చూస్తున్నాడు. అల్లంత దూరంలో సలభై తొమ్మిదో నంబరు బస్సు దిగి వస్తున్న సునీతని చూసి అమాంతం వెళ్ళి చేతులు పుచ్చుకోవాలనిపించింది. అది బస్టాండని గుర్తొచ్చి తమాయించుకున్నాడు.

పరుగులాంటి నడకతో వెళ్ళి, చేయి పుచ్చుకుని ఆటో దగ్గరికి లాక్కువెళ్ళాడు.

ఆటోలో కూచోగానే, సునీత భుజం చుట్టూ చేయివేస్తూ, "ముందో వార్త చెపుతానోయ్. నాకేమిస్తావ్ మరి .... వచ్చే నెలనించీ మా జీతం వంద పెరగబోతోంది తెలుసా?" అన్నాడు. ఆ మాటలు చెబుతోంటే అతని ముఖం నిండా సంతోషమే "రాజా ఎప్పుడూ ఇంతే. సంతోషం కలిగితే దాచలేడు" అనుకుంది సునీత లోలోపల నవ్వుకుంటూ.

లాల్‌బాగ్ కెదురుగా వున్న రెస్టారెంట్‌లో ఇద్దరూ చెరో కూల్ డ్రింక్ తీసుకున్నాక రోజ్‌గార్డెన్‌కి దగ్గర్లోవున్న లాన్స్‌లోకెళ్ళి కూచున్నారు.

అప్పుడే చీకటి పడబోతోంది. చుట్టూ మనుషు లెవరూ లేకపోవటం గమనించిన సునీత ఆగలేక పోయింది. రాజారాం మెడచుట్టూ చేతులువేసి అతని భుజంలో తల దాచుకుంది. రాజారాం కిది కొత్తగా వుంది. అయినా ఆమె ఫీలింగ్స్ అర్థం చేసుకోలేనంత ఫూల్ కాదు.

అందుకే తన పరిస్థితికి బాధ వేసిందతనికి. వెల్లికిలా రెండుచేతులు ఆమె వీపు చుట్టూ చుట్టి దగ్గరగా తీసుకున్నాడు.

"ఇందుకేనోయ్ నేనిన్నాళ్ళు పెళ్ళి పోస్ట్‌పోన్ చేస్తూ వచ్చింది ఒక ఇల్లంటూ లేకుండా, ఇలా వుండాలంటే ఎంతకష్టమో చూడు. నువ్వేమో నామీద అలిగావు అప్పుడు." అతనింకా ఏదో చెప్పబో తూంటే, ఇంకేమి చెప్పవద్దన్నట్లు చేత్తో అతని నోటిని మూసేసింది.

ఆమె ముఖాన్ని రెండు చేతుల్లో పట్టి చూశాడు. కలిసివున్న కాసేపు దెప్పుళ్ళతో వేస్ట్ చేయద్దని బతిమాలుతున్నట్లుగా ఉన్నాయా చూపులు. కళ్ళజోడు తీసి పక్కన పెట్టాడు.

సునీతని దగ్గిరకి లాక్కుని, ఆమె తల పైన తన పెదాలతో రాస్తూ, "సోనీ డియర్! నేనేం చేయటానికి అశక్తుణ్ణయి పోయాను. ఇంతమంచిదాన్ని నిన్నింత కష్టపెడుతున్నానో నన్ను క్షమించవూ?" అన్నాడు గుసగుసగా.

సునీతని 'సోనీ' అని పిలిచేది రాజారాం ఒక్కడే పెళ్ళికి తొందరపెడ్తూ "నేను అన్నయ్య ఏమి లేనివాళ్ళం మీకు కట్నంగా ఇచ్చేందుకు మా అన్నయ్య దగ్గరేం లేదు" అన్నది తమాషాగా సునీత.

"పిచ్చి! సోనీ అంటే తెలుసుగా బంగారంతటి విలువ, అందమూ వున్న మంచి పిల్లవి నువ్వు నాదాని వవుతుంటే వేరే కట్నాలు కావలసొచ్చాయా నాకు" అన్నాడు రాజారాం.

లాన్స్‌లోనే వీళ్ళలాంటి మరో జంట అంత దూరంలో కూర్చుని వుంటే వాళ్ళ ట్రాన్సిస్టర్లోంచి సన్నగా వినిపిస్తోంది పాట:

"ఇదుయారు బరద కథెయో.... సనగగి తంద వెధయో" అని విషాదంగా పాడుతున్నాడు రాజ్‌కుమార్.

బెంగుళూరు వచ్చేక కన్నడంపాటలనీ, రాజ్‌కుమార్ స్వరాన్నీ లైక్ చేయటం నేర్చుకుంది సునీత. విషాద గీతాలు రాజ్‌కుమార్ స్వరంతో ప్రాణం పోసుకుంటాయనిపిస్తుందామెకి. ఆ మాట రాజారాంతో అంటే "పొరుగింటి పుల్లకూర రుచి" అని, మన గొప్ప మరిచి ఇతర్లని పొగడ్డం మన ఆంధ్రులంతా చేసేపనేగా" అంటాడు.

అలాంటి దివాళ ఈ క్షణంలో ఆ పాట రాజారాం మనసునికూడా కదిలించివేసింది

## 7

సిటీలో కొత్తగా ఉద్యోగాలు వచ్చినవాళ్ళు, స్థిరపడదలచుకున్నవాళ్ళు అందరూ

పడుతున్న కష్టమే ఇది. తినటానికి తిండి, కట్టుకోవటానికి బట్ట కొంత కష్టంమీద సమకూర్చుకోవచ్చుగానీ, తలదాచుకుందుకు కౌర చూరు దొరకటమనేదే బ్రహ్మ ప్రళయమవుతోందీ రోజుల్లో.

సునీతకీ బాధలన్నీ తెలీవు రాజారాంతో ప్రేమలో పడి, పెళ్ళి చేసుకుంటే బాగుంటుందనిపించేక, ఎన్నాళ్ళయినా ఇతను పెళ్ళిమాటే ఎత్తడేమిటా అనుకుంది.

ఒకరోజు చూచాయగా తనే ఆ విషయాన్ని రెయిజ్ చేసింది ఆశ్చర్యంగా చూశాడు రాజారాం. "ఏమిటి సో



నువ్వంటూంది పెళ్ళి చేసుకోవాలని నాకు మాత్రం ఆత్రుత లేదూ? పెళ్ళిచేసుకుని కలిసి కాపురమెక్కడ పెట్టేటి? మనకొక ఇల్లు కావద్దూ?"


ఓస్ ఇంతేనా ? అన్నట్టు చూసింది సునీత "ఇంత మహానగరంలో మనకిల్లు దొరకటమే కష్టమవుతుందా? ఓ నాలుగు రోజులు కష్టపడి వెతికేసరి" అంది తేలికగా.

"ఏఁవిటి నాలుగు రోజులు సైకిలేసుకుని బెంగళూరంతా చుట్టమంటావా? ఓయ్, ఇదేం అనంతపూరనుకున్నావా? ఇక్కడ ఇళ్ళు అద్దెకివ్వటానికి, పుచ్చుకోవటానికి కొన్ని ప్రొసిజర్స్ వున్నాయి తెలుసా? బ్రోకర్స్ వుంటారు. వాళ్ళకి మనం పది రూపాయలు కమీషన్ కడితే వాళ్ళు మనకు కావలసిన సైజులో ఇల్లు చూపుతారు. తర్వాత ఆ ఇంటికి ఓ పది నెలల అద్దో, సంవత్సరపు అద్దెనో ఎడ్వాన్స్‌గా ఇవ్వాలి. అప్పుడుగాని ఇల్లు మనదికాదు.... ఏం.... నీ దగ్గరేమయినా ఓ వెయ్యిరూపాయలుంటే చెప్పు. వెంటనే బ్రోకర్‌కి కమీషన్ కట్టి ఇల్లు చూడమంటాను".

నిజంగానే సునీతకివేమీ తెలియవు. అందుకే "టెన్ మంత్స్ రెంట్ ఎడ్వాన్సా?" అని ఆశ్చర్యపోయి గుండెలమీద చెయ్యేసుకుంది.

"అబ్బే అంత గాభరా పడకోయ్. నా ప్రయత్నాలేవో నేనూ చేస్తున్నాలే. నా దగ్గర సేవింగ్స్ ఓ అయిదువందలదాకా వుంది. ఓ రెండుగదుల ఇల్లు కావాలంటే కనీసమింకో వెయ్యి రూపాయలయినా వుండాలి. ఎలా కూడెయ్యాలా అని ఆలోచిస్తున్నాను. నాకూ కొంతమంది అవసరానికి అప్పిచ్చే ఫ్రెండ్స్ వున్నారుకానీ అందరూ నాలాంటివాళ్ళే. వందో రెండు వందలో అవుతే ఎలాగో సర్దుతారు."

సునీత దగ్గరేమయినా సేవింగ్స్ వుందేమో అడగాలనుంది రాజారాంకి. అయితే ఏమనుకుంటుందో. పెళ్ళికాకముందే తన సంపాదనకి ఆశిస్తున్నాననుకుంటుందేమోనని భయం. అందుకే ఇన్నాళ్ళూ వస్తాయిస్తూ వచ్చాడు. ఇవాళ తమాషాకయినా అడగక తప్పలేదు.



ఇటీవల "కళాభారతి" (మద్రాసు) శ్రీ యామిజాల పద్మనాభ స్వామిని సన్మానించినప్పటి దృశ్యం.

"నా దగ్గరా ఓ అయిదువందలు పైనే వుండచ్చు సేవింగ్స్ ఎకౌంట్‌లో. రూమ్ కెళ్ళాక సరిగాచూసి చెబుతాను. మిగతాది అప్పు మాత్రం చెయ్యొద్దు. అప్పుచెయ్యట మనేది జరక్కుండానే వుండాలి కానీ. దాన్నుంచి విముక్తి పొందటమనేది ఎంత కష్టమో మీకు తెలీదు." అన్నది సునీత.

"నాకెందుకు తెలీదూ? చదువుకునే టప్పుడు చేసిన అప్పుకి ఇప్పటిదాకా నెలకి యాభైరూపాయలు వడ్డీ కడుతోనే వున్నాగా?" అన్నాడు. వెంటనే అయ్యో అని నాలుక్కొరుచుకున్నాడు.

తన అప్పు తన ఆర్థిక పరిస్థితి ఇలాంటి వన్నీ ఆమెకి చెప్పటం రాజారాంకి ఇష్టం లేదు. అందుకే అసంకల్పితంగా అనేసి. నాలుక్కొరుచుకున్నాడు. "సారీ సోనీ!" అన్నాడు తలవంచుకుని.

"ఛ! సారీ చెప్పటమెందుకు రాజా! మీతో జీవితం పంచుకోవటానికి సిద్ధమయాక, మీ కష్టసుఖాలు నావి కావూ? ఎందుకు నన్ను వేరుగా చూస్తారు?" అంది కళ్ళనీళ్ళతో.

సునీత చేయిపట్టి దగరికి తీసుకుని. "సోనీ డియర్ నామీద నీకున్న ప్రేమకి నిన్ను నేను పూవులమీద నడిపించాల్సింది. అది పోయి నీ సంపాదన మీద ఆధార పడాల్సి వచ్చిందే అని నా బాధ" అనుకున్నాడు మనసులో.

ఆమె మూడ్ మార్చటానికా అన్నట్టు. చేతిలోవున్న వీక్లీ తిప్పి. ఓ పేజీలోవున్న అందమయిన చిన్న ఇంటిని చూపాడు.

"ఇదిగోవోయ్. ఇటు చూడు. ఈ ఇల్లు బాగుంది కదూ ముద్దుగా. ముందుగా చిన్న వరండా. దాని వెనక ఒక కారిడేర్. దానికి కుడివయిపు బెడ్ రూమ్. ఎడమ వయిపో డ్రాయింగ్ రూమ్. కారిడేర్ వెనక కిచెన్, బాత్‌రూమ్ దాన్నానుకుని స్టోర్ రూమ్. డ్రస్సింగ్ రూము చాలు మనకి. చక్కగా ఇలాంటి ఇల్లొకటి కట్టేసుకుందామా?

"చుట్టూతా పూలచెట్లు, కూరగాయలు పెంచుకోవటం మాత్రం నీ బాధ్యతే నబ్బా.... పోనీ ఇటు చూడు ఈ పక్కన కొంచం వేరుగా ప్లాన్ వుంది. దీన్లో గెస్ట్ రూమ్ వుంది. డ్రస్సింగ్‌కి బెడ్‌రూమే వుపయోగించుకోవాల్సిందే. ఎవరయినా వస్తే గెస్ట్‌రూము పనికొస్తుంది."

అలా చెప్పుకు పోతున్న రాజారాంని చూస్తోంటే దుఃఖం ముంచుకొచ్చి నవ్వేసింది సునీత అతను చెబుతున్నది తమాషాకని తెలిసినా "రాజా! ఇంత ఇల్లు కట్టుకోవాలంటే ఎంతవచ్చు దాదాపు" అన్నది.

ఒక్కక్షణం ఆలోచించి "ఎంతా ఓ రెండు లక్షలు కావచ్చు. అంతే" అన్నాడు రెండు వందలయినంత తేలిగ్గా.

"అబ్బో! ఏ లాటరీయో కొట్టెయ్యాల్సిందే రెండు లక్షలంటే" అన్నది కళ్ళు చిత్రంగా ఆర్పుతూ.

ఆరునెలలు కష్టపడి ఎలాగయితేనేం ఇద్దరూ కలిసి పదిహేను వందల పైచిలుకు పోగెయ్యగలిగారు ఇక మొదలుపెట్టాడు రాజారాం ఇల్లు వెతకటం.

**జయనగర్ ఏరియాలో** ఇళ్ళు బాగుంటాయి క్లీన్‌గా అని ఎవరో చెబితే. ఆ ఏరియా బ్రోకర్‌కి కమీషన్ కట్టేడు రాజారాం. పదిరూపాయలకి ఒకటి తర్వాతొకటి మూడిళ్ళు చూపుతాడు అతను. అందులో ఏదో ఒకటి నచ్చితే సరి. లేదా మరో పదిరూపాయలు కట్టాల్సిందే.

జయనగర్ సెకండ్ స్టేజికి దగ్గర్లో ఇల్లు చూపుతాను రమ్మన్నాడు బ్రోకరు. సునీతను వెంటబెట్టుకుని చూట్టానికి వెళ్ళాడు రాజారాం. చిన్న సెపరేట్ పోర్షనది. వంటగది. బాత్‌రూమ్ కాకుండా మరో రెండు గదులు మాత్రమున్నాయి. కాంపౌండ్ అదీ ప్రత్యేకంగా వున్నాయి. చూసి ఇద్దరూ సంతృప్తిపడ్డారు. సరిగ్గా మాకిద్దరికీ సరిపోతుంది ఇలు అనుకుని ఎక్కడెక్కడ ఏమేం వస్తువు లుంచుకోవాలో కూడా ప్లాన్లు వేసుకోసాగింది సునీత.

చూడటమయి బయటికొచ్చాక. అన్నాడు బ్రోకరు. "అద్దె రెండొందలు సార్. రెండువేలు ఎడ్వాన్స్ కట్టాలి." అని.

బాబోయ్ అనుకుని ముఖాలు చూసుకున్నారిద్దరూ. "ఇంతింత చిన్నగదులు. ఒక్కోదాంట్లో ఓ మంచంవేస్తే తిరిగేంత చోటయినా లేదు. రెండొందలా!" అనుకుని అబ్బురపడింది సునీత.

అది నచ్చలేదని. మరోటి చూపమన్నారు.

అందులో వాళ్ళకి నచ్చనిదేమిటో అర్థంకాక. మరొకటి కాస్త పెద్ద గదులున్న ఇలు చూపాడు బ్రోకరు. దానికి అద్దె రెండొందల ముప్పయ్యట.

అప్పుడు చెప్పేడు రాజారాం కాస్త తక్కువలో చూపమని ముచ్చటగా మూడోది చూడటానికి వెళ్ళారు. ఈసారి ఆరు పోర్షన్లున్న ఒకే బ్లాక్‌కి తీసికెళ్ళి చివరి పోర్షన్ చూపాడు. అదీ బాత్‌రూమ్. టాయిలెట్‌కి దగ్గిర పోర్షను. బాత్, లెట్రిన్ ఆరు ఇళ్ళకీ కామన్‌గా వున్నాయి. ఒక కిచెన్. ఒక రూము. కామన్ వరండా. అద్దె మాత్రం తక్కువే. వంద రూపాయలు.

ఈసారి సునీతా, రాజారాంలకి అద్దె నచ్చితే ఇల్లు నచ్చలేదు రెండు గదులు తప్ప అన్నీ కామన్ అనేసరికి భయపడిపోయి వద్దని వచ్చేశారు.

"ఈ ఏరియాలో, ఇంతకంటే మంచి ఇళ్ళు. చీప్‌లో అంటే దొరకవు సార్" అని ఖచ్చితంగా చెప్పేడు బ్రోకర్, ఇక మీ ఇష్టమన్నట్టు.


పోనీ సిటీకి కాస్త దూరంగా వున్న చోటవుతే తక్కువలో దొరుకుతాయేమో సని గంగెనహళ్ళి ఎక్స్‌టెన్షన్‌లో చూద్దామని నిర్ణయించుకున్నాడు రాజారాం.

ఈలోగా ఓ అవాంతరం వచ్చిపడింది. సునీత వదినె ఉత్తరం రాసింది. ఆవేళ సాయంత్రం రాజారాంని కలిసిన ప్రదా ఉత్తరాన్ని అతనికి చూపింది.

"ఏవిటోయ్ నీ ఉత్తరాన్ని నాకు చూపుతున్నావు ?" అంటూ యథాలాపంగా చదివాడు రాజారాం. ఇలా వుందందులో:

"ప్రియమయిన సునీతకి,

మీ వదినె ఆశీర్వదించి వ్రాయుట. నీనుంచి ఉత్తరము రాక చాలా రోజ లయింది. క్రమం తప్పక ఉత్తరాలు రాయ




అపూర్వమైనది లిరిల్. పచ్చని తరంగరేఖలు. నిమ్మకాయల్లోని తాజాదనపు ఉత్సాహంతో. చురుకైన, పులకరింపజేసే లిరిల్ మిమ్మల్ని నవనారిగా రూపొందిస్తుంది.

**లిరిల్**
తాజాదనపు సబ్బు **నిమ్మకాయల తాజాదనపు ఉత్సాహంతో**

హిందూస్థాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పత్తి

లింటాస్. LR.27-203 TL




మిత్రసాహితీ సమితి (కడప) తొలి వార్షికోత్సవ మహాసభలో ఎడమనుండి వరసగా డాక్టర్ పుట్టపర్తి నారాయణాచార్య, డాక్టర్ గల్లెహూల వేణుగోపాలరెడ్డి, డాకర్ అక్కిరాజు రమాపతిరావు (మంజుశ్రీ), శశిశ్రీ

వలసింది. ఇప్పుడు ముఖ్యముగా వ్రాయవలసిన విషయ మేమిటంటే, ఇక్కడ మీ అన్నయ్యకు కొత్తగా ఓపెన్ చేస్తున్న ఒక ప్రైవేట్ బ్యాంకిలో మానేజర్‌గా పోస్ట్ ఇస్తామన్నారు ఆయనకున్న శక్తి సామర్థ్యాలు, అనుభవమూ తెలిసి ఎవరో ఈ సహాయం చేసిపెట్టారు. మన కుటుంబ ఆర్థిక పరిస్థితి మెరుగుపడటానికిదే మంచి సమయము.

అయితే ఇందులో ఒక చిక్కున్నది. డిపాజిట్‌గా రెండువేల రూపాయలు కట్టాలిట బాంకులో. అంతడబ్బు మీ అన్నయ్య దగ్గరలేదు మన పరిస్థితి నీకు తెలిసిందే గదా! ఏ నెల కానెలా గడపటమే బాధగా వుంది. అందుకని మనకున్న మూడెకరాల పొలాన్ని అమ్మాలని అనుకుంటున్నారు. మూడిటికీ మూడు వేలయినా రాకపోదు. ఇందులో ఒక ఎకరం నీభాగం వున్నది. అందుకని నీవు సమ్మతిస్తేనే అమ్మటానికి వీలుంది.

ఏ విషయం వెంటనే బదులువ్రాయి. మేము ఆత్రుతగా చూస్తుంటామని మర వద్దు.

ఇంతే సంగతులు. ఇట్లు

మీ వదినె, రాజ్యలక్ష్మి

అంతా చదివి సాభిప్రాయంగా చూశాడు సునీతవంక.

"నీ అభిప్రాయమేమిటో రాసెయ్. అవసరాని కాదుకోవాలిగా మరి ఆస్తంటూ వున్నాక"

"అదికాదు రాజా! ఆ భూమి వల్లే కాస్త ధాన్యం వచ్చి సంవత్సరమంతా తడుము కోకుండా జరుగుతోంది మా ఇంట్లో. ఆ ఆధారంకూడా లేకపోతే నెలనెలా బియ్యం కొనాలంటే ఎంత కష్టమో ఆలోచించండి" అన్నది.

ఇప్పుడర్థమయింది రాజారాంకి ఆమె అభిప్రాయం.


"సరే. అంతగా ఆలోచించేదేముంది! మన దగ్గిరో పదిహేను వందలున్నాయిగా ఆ డబ్బే పంపేసెయ్య. మనం మళ్ళీ సేవింగ్ చేసుకోవచ్చు. రేపు డ్రాఫ్ తెచ్చిసాను. పంపెయ్య. అన్నట్లు మీ అన్నయ్య పేరేమిటన్నావ్?" అన్నాడు.

"సారీ రాజా!" అన్నది బాధగా సునీత.

"ఛ! పిచ్చి సోస! సారీ ఎందుకు! సొంత అన్నయ్యకీ మాత్రం సాయం చేయకపోతే ఎలా? మనసుంటే మార్గం లేదా? - అని మన ఇంటికి కావలసిన డబ్బు అదే కూడుతుంది ఇంకొన్నాళ్ళు ఓపిక పట్టేసుంటే. సో లెటస్ ఫర్‌గెట్ ఎబౌటిట్ ఫర్ ది ప్రెసెంట్." అని తను పని చేసే హోటల్‌కి తనని మేనేజర్ చేస్తే తాను ఎలా ఇంప్రూవ్ చెయ్యగలదో చెప్పడం మొదలెట్టేడు.

## 9

"హోటల్ సుజాత"కి ఒకప్పుడు మంచి పేరుంది. ఇప్పటికీ ఆ రెప్యుటేషన్‌తోనే నడుస్తోంది. కానీ ప్రస్తుతం వున్న ప్రొప్రయిటర్స్‌కి వేరే చాలా వ్యాపారాలు వుండటంవల్ల, ఇందులో అంతగా శ్రద్ధచూపకపోవటం మేనేజర్ బాలరాజుకి మంచి ఛాన్స్ అయింది. వీలయినంత వరకు హోటల్‌డబ్బు తన సొంత బీరువాలో ఎలా మెల్లిగా చేర్చుకోవాలా అనే



ఆలోచనే పట్టుకుంది అతన్ని. ఇంక వ్యాపారం మీదం శ్రద్ధ వుంటుంది?

ఆ హోటల్ అటు స్టేషన్‌కిగానీ, ఓల్డు బస్టాండుకిగానీ నడిచి వెళ్ళేదూరంలో లేదు. అంటే ఏ ప్రయాణీకు డయినా రైలు లేదా బస్ దిగగానే కంటి కెదురుగా కన్పించేలా లేదన్నమాట ముందునుంచీ అలవాటున్న వాళ్ళు, హోటల్ పేరు బాగా తెలిసినవాళ్ళు అయితేతప్ప సనికట్టుకుని ఆటోఎక్కి ఇటు రారుకదా?

అందుకని ఎడ్వర్టయిజు మెంటుకి మామూలుగా పెట్టున్నదికాక మరింత స్పెండ్ చెయ్యాలని రాజారాం అభిపాయం వారాని కొక్కసారయినా పేపర్లో బ్లాక్ లెటర్స్‌లో ప్రకటన ఇచ్చి, సిటీలో ముఖ్యమయిన సెంటర్స్‌లో ఉన్న బోర్డ్స్ సంఖ్య కలరింగ్ బాగా పెంచాలని, కొద్దిగా ప్రాఫిట్స్ ఉన్న సీజన్‌లో, అంటే సమ్మర్‌లో రేడియోలోకూడా ఎనౌన్స్ మెంట్ కివ్వాలనీ. ఇవీ రాజారాం ప్రతిపాదనలు.

ఇవి ఎన్నో రకాలుగా, ఎన్నిసార్లో చెప్పిచూశాడు రాజారాం మేనెజర్‌కి ఏదైనా మార్పు అనగానే వ్యతిరేకిస్తాడు బాలరాజు. అదీ ఇన్‌వెస్ట్‌మెంటు అంటే భయం- తను కొాటేస్తున్న లాభాల కెక్కడ థోకా వస్తుందోనని.

"ఇంత ఖర్చు అనవసరం కదోయ్ ఇప్పుడు మన హోటల్‌కేం. బాగా అవుతోంది బిజినెస్. సిటీలో వన్ ఆఫ్ ది బెస్ట్ అని అందరికి తెలుసులేవోయ్" అంటాడు.

నిజంగా అంతమంచి పేరే వుంటే, హోటల్లో ఎప్పుడూ ఒక్కగదయినా ఖాళీ అంటూ లేకుండా కస్టమర్స్ వుండాలి అని రాజారాం అభిప్రాయం. ఎప్పుడో బిజీ సీజన్‌లోతప్ప ఎప్పుడూ వున్న ఏభైలో ఆరేడు గదులు ఖాళీగా వుండనే వుంటయి. అంటే రోజుకి రెండువందలు, నెలకి ఆరేడువేలు నష్టమన్నమాట. ఇలా వుంటాయి రాజారాం లెక్కలూ, ఆలోచనలూను.

"హోటల్ సుజాత"లో బార్, రెస్టారెంటు వేర్వేరుగా రెండు ఎయిర్ కండిషన్డ్ హాల్స్‌లో వున్నయి. అవికాక ఎసి. లేని ఒక మామూలుహాలు ఎక్స్‌టెండ్ చేసి, దాన్లో ఒక రెస్టారెంట్, టిఫిన్, కాఫీ సెక్షన్ రన్‌చేస్తే బావుంటుందని రాజారాం అభిప్రాయం. ఈ హోటల్లో భోజనమూ, టిఫినూ బావుంటాయని సిటీలో పేరుంది. కానీ ఏసీ రూమ్ సర్వీసెస్‌లో, చేసే ఛార్జెస్‌ని భరించగల శక్తి ఎంతమంది కుంటుంది?

ఏవరేజ్ ఇన్‌కమ్ వున్న కసమర్స్‌ని ఆకర్షించాలంటే ఇంకో రెస్టారెంట్ సెక్షన్ ఓపెన్ చెయ్యాలి అనుకుంటాడు రాజారాం.

హోటల్లో వున్న ఏభై గదులకీ ఏభై ఎక్స్‌టెన్షన్ టెలిఫోన్స్ వున్నాయి వాటన్నిటికీ మెయిన్ నంబర్స్ వున్నది రెండు. రెండిట్నీ ఒకే ఆపరేటర్ కంట్రోల్ చెయాలి. దీనివల్ల రూమ్స్‌లో వున్న కిస్టమర్స్‌కి చాలాసార్లు- ముఖ్యంగా అన్ని రూమ్స్ ఫుల్‌గా వున్నప్పుడు ట్రంకాల్స్ రావటంలో బుక్ చెయ్యటంలో బాగా ఆలస్యం అయిపోయి, కంపెయింట్స్ వస్తుంటాయి. ఇంకో రెండు మెయిన్ టెలిఫోన్స్ పెట్టించి, వాటికొాక ఆపరేటర్‌ని వెయ్యాలని రాజారాం ప్రతిపాదన. స్లాక్ సీజన్‌లో అంతా రెండు ఫోన్లు ఎక్స్ట్రా మెయింటెయిన్ చేయటం వేస్ట్ అని అంటాడు మేనేజరు

ప్రతీసారీ ఏన్యువల్ రిపోర్ట్స్ ఇచ్చి నప్పుడల్లా, రాజారాం తన అభిప్రాయాలు చెప్పటం అందులో ఏ ఒక్కటీ మేనెజరు ఆమోదించక పోవటమూ రెండేళ్ళ బట్టీ జరుగుతూనే వున్నాయి

అసలు రాజారాం ఒక మామూలు గుమాస్తాలా తను చెప్పినట్లు విని పడుండక తన స్వంత అభిప్రాయాలంటూ చెప్పటమే బాలరాజుకి నచ్చదు. "పెద్ద డిప్లొమా నాకే వుందిగదాని వీడు నాకున్నంత అనుభవ జ్ఞానం వీడికే మేడిసింది" అనుకుని పళ్ళు నూరుకుంటాడు.

ఎన్నోసార్లు రాజారాంని సన్లోంచి తొలగించేయాలని అనుకున్నాడు. ఆ పోస్‌లో తనమాట వినేవాన్ని వేసుకుంటే హాయి.


"మూకం కరోతి వాచాలం"-మాటలు రాని మూగవాడు జగజ్జనని అనుగ్రహంతో మహాకవిగా మారాడట!

అలాగే-

ప్రమదావనం
రజతోత్సవ ప్రచురణలు

మేధకులను మేధావులుగా మార్చగల విశేషాలతో వెలువడిన గ్రంథాలు.... నేడే మీ ఆర్డరు పంపండి

మాలతీచందూర్ రచనలు

| | |
|---|---|
| 1 సౌందర్య సాధన | రూ 8.00 |
| 2 ఇల్లూ-వాకిలి | 8.00 |
| 3 దాంపత్యజీవితం | 9.00 |
| 4 పిల్లల పెంపకం | 12.00 |
| 5 అవీ, ఇవీ... | 8.00 |
| 6 వినదగు విషయాలు | 8.00 |
| 7 ప్రమాదాలు మెలకువలు | 6.50 |
| 8 నేర్పుగా...ఓర్పుగా.. | 5.00 |
| 9 ఆదర్శ స్త్రీల సజీవ చిత్రాలు | 5.00 |
| 10 విఖ్యాత పురుషుల జీవిత చిత్రాలు | 5.00 |

మరియు

| | |
|---|---|
| 11 నవ భారతి | 3.00 |
| 12 పదేళ్ళ సెన్సారింగ్ అనుభవాలు | 3.50 |

రావూరి భరద్వాజ రచనలు
విశేష ప్రజాదరం పొందిన

| | |
|---|---|
| 1 పాకుడు రాళ్ళు 1 భాగం | రూ 12.50 |
| 2 2 భాగం | 12.50 |
| 3 కాదంబరి (సాంఘిక నవల) | 8.00 |
| 4 నేనెందుకు రాస్తున్నాను? | 6.50 |

రావూరి రవీంద్రనాథ్ రచన

| | |
|---|---|
| 1 మీకు తెలుసా? | 8.00 |

జొన్నలగడ్డ లలితాదేవి

| | |
|---|---|
| 1 ఓ వసంత కథ | 6.50 |

శ్రీ కమలా పబ్లిషింగ్ హౌస్
గవర్నరుపేట: విజయవాడ-2

ఏ రెండు పుస్తకాలు తెప్పించుకొన్నా పోస్టేజి ఉచితం!

SIVARAM PROCESS

అయితే రాజారాంని తొలగించటం అంత సులభం కాదు. ఒకసారి బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ నలుగురూ మీటింగు జరిగే ముందే సరిగ్గా ఎసిస్టెంటు మేనేజరు చేస్తున్న ఒకతను రాజీనామా చేసిపోయాడు. వెంటనే పేపర్లో వేయించి, బోర్డ్ మీటింగు టయింలోనే ఇంటర్వ్యూ జరిపి రాజారాంని సెలక్ట్ చేశారు. అంత తతంగం అయి వచ్చాడు కనుక, సరయిన కారణం లేకుండా అతని కుద్వాసన చెప్పటం తన తరం కాదని బాలరాజుకి తెలుసు.

## 10

రాజారాం చెప్పినవన్నీ విని, "ఆ మేనేజర్‌తో మంచిగావుంటే మీదేం పోతుంది? అలాంటి వాళ్ళకి దూరంగా వుండాలి రాజా! మన అదృష్టం బాగులేనప్పుడు మన భావాలకి విలువ లేనప్పుడు, పరిస్థితులకి అనుగుణంగా పోతూ వుండాల్సిందే" అంది సునీత.

"అదికాదు సోనీ. నాకు తెలిసిన విషయాల్ని పైకి ఎక్స్‌ప్రెస్ చేయకుండా వుండటం నాకు చాతకాదు. ఎప్పటికయినా ఈ మేనేజర్ ద్వారానే నా అయిడియాస్‌కి రూపం రావాలికదా? అందుకని అతను ఎన్నిసార్లు కాదంటున్నా వదలకుండా చెప్పాలని వుంటుంది నాకు.

"అయినా నీ పిచ్చిగానీ వాడేం చేస్తాడులేవోయ్ నన్ను. అన్నిచోట్లా అందరికీ భయపడుతూ కూచుంటే ఈ లోకంలో బ్రతకటం కష్టం సోనీ" గంభీరంగా అన్నాడు రాజారాం.

మరునటిరోజు డ్రాఫ్టుతోపాటు ఉత్తరం రాస్తూ, కొద్దిగా రాజారాంని గూర్చి రాద్దామని కూచుంది సునీత.

ప్రియమయిన వదినెకు,

నమస్కరించి వ్రాయుట. నీ జాబు చేరింది. విషయం తెలిసి చాలా సంతోషించాను. కానీ మన కుటుంబానికి తిండి గింజలకాధారమయిన ఆ కాస్త భూమిని అమ్మటం మంచిది కాదని నా అభిప్రాయం.

నేనిక్కడ స్నేహితులు శ్రీ రాజారాం ద్వారా కొంత అప్పు తీసుకుని ఒక పదిహేను వందలు పంపుతున్నాను. మిగిలిందెలాగో సర్దుకొంటే సరిపోతుందని అన్నయ్యకు నా మాటగా చెప్పేది.

అన్నట్లు నా కిక్కడి కొచ్చినకొత్తలో రాజారాంగారని ఒకాయన మన తెలుగువారే పరిచయమయారు. చాలా మంచివారు. మన వాళ్ళంటే చాలా అభిమానం. వీలయితే, ఈ సారి మనవూరు వచ్చినప్పుడు. నువ్వు పర్మిషన్ ఇస్తే. ఆయన్ని మనింటికి తీసుకొస్తాను.

ఇంకేం విశేషాలు లేవు. అన్నయ్యకి నమస్కారాలు తెలిపేది. తమ్ముడికీ, అల్లుళ్ళిద్దరికీ ఆశీర్వాదాలు.

ఇట్లు
సునీత"

అంతా రాసి ఓసారి చదివి చూసుకుంది. "చాలు ఈ మాత్రం రాస్తే అంతా అర్థం చేసుకోగలదు మా వదినె" అనుకుని సంతృప్తిపడి కవర్లో పెట్టి అతికించేసింది.

ఆరోజు సాయంత్రం రాజారాంని కలిసినప్పుడు అతనన్నాడు. "మనకొక ఎక్స్‌ట్రా ఆదాయం రాబోతోందోయ్. నాలుగు ట్యూషన్స్ సంపాదించాను. రోజూ సాయంత్రం కష్టపడితే చాలు. సెవెన్ టు నైన్ అంతే. నెలకు వంద రూపాయలొస్తుంది."

డబ్బు. డబ్బు అంటూ అతని లా...



నవభారతి ఆధ్వర్యాన విజయవాడలో ఇటీవల జరిగిన కథారచయితల సమ్మేళనం సందర్భంగా, శ్రీ పురాణపండ రంగనాథ్ వ్రాసిన "ప్రభవ" నాటికలసంపుటిని ఆస్థానకవి డాక్టర్ దాశరధి ఆవిష్కరించి, రచయితను అభినందించినప్పటి చిత్రం

...కేమాత్రం ఇష్టంలేదు. వద్దని చెప్పినా అతను వినడనీ తెలుసు. తమకి ఇలు దొరికేంతవరకూ, ఎలాగో తిప్పలుపడితే తరవాత మానిపించేయవచ్చు - అని సరిపెట్టుకుంది.

## 11

రోజులు మామూలుగా గడిచి పోతున్నాయి. అప్పుడప్పుడు కలుసుకుని ఎంత డబ్బు చేరిందో లెక్కేసుకుంటుంటారు సునీత, రాజారాం. ఒకోరోజు రిలీఫ్ కోసం, మేగజైన్స్‌లో వుండే రంగు రంగుల ఇళ్ళబొమ్మలు చూసి ఆనందిస్తుంటారు. ఒకోసారి సర్వం మరిచిపోయి, అసలు సిసలు ప్రేమికుల్లా, మాటా పలుకూ లేకుండా, ఒకరి కళ్ళలోకొకరు చూసుకుంటూనో ఒకరి కౌగిట్లో ఒకరు చేరుకునో గడిపేస్తున్నారు.

రోజులెప్పుడూ ఒకేలాగ జరగవు. ఆవేళ సునీత పుట్టినరోజు. సునీత, రాజారాం ఇద్దరూ సెలవు పెట్టారు ఉద్యోగాలకి.


ఉదయమంతా బజార్లన్నీ తిప్పి మంచి చీరొకటి కొనిపించాడు రాజారాం...


## డబ్బు కావాలా?

రు. 6/-లు పెట్టుబడితో మా (చైను పద్ధతి) స్కీములో సభ్యులుగా చేరి మీ బంధు మిత్రులను చేర్పించడం ద్వారా ఇంట్లో కూర్చుని ప్రతీరోజూ మనియార్డర్ల ద్వారా రు. 17,476/-లు లాభం పొందండి.

Sri Vigneswara Money Circulation
Govt. Regd. No 711.
Guindy, Madras-32

ఉచిత బహుమతి ఫొటో కెమేరా




ప్రపంచ ప్రసిద్ధి చెందిన శక్తివంతమైన 4 బాండ్ ఆల్ వరల్డ్ టెలివరల్డ్ (ఎక్స్‌పోర్టు క్వాలిటి) ట్రాన్సిస్టర్ రు. 270/-ల విలువది నెలకు రు 5/- వాయిదాపై పొందండి 2 సం॥ల గ్యారంటీ ఏ గ్రామము, పట్టణముకైనా పంపగలం నేడే ఆర్డరు చేయండి.

PRINCE AGENCIES (Regd)
P. B. No. 7126, New Delhi-110002

సారి సునీతని వెంట తీసుకెళ్ళి ఏసి రూమ్‌లో భోజనం చేయించాడు.

అదయాక హోటల్లోనే ఓ మూలగా వున్న తన గదికి తీసికెళ్ళాడు. కొత్తచీర కట్టుకొమ్మని బతిమాలితే కాదనలేక చీర మార్చుకుంది సునీత.

ప్లేన్ ఆరంజి చీరకి గోల్డ్ కలర్ తీగల బార్డర్‌తో, సునీత ఒంటిమీద మరింత ఆకర్షణీయంగా వుంది చీర. బంగారు బొమ్మలా కనిపించింది రాజారాం కళ్ళకి. అమాంతం వాటేసుకోబోయి, కొత్తచీర నలిగి పోతుందని తమాయించుకున్నాడు. అందులోనూ సునీత కిష్టమయిన మాంచి హిందీ సినిమాకి వెళ్ళాలని ప్రోగ్రాం వేసుకున్నారు.

టయిమయిపోతుందని గబగబా బయలు దేరారు. అడ్వాన్స్ బుకింగ్ చేసి పెట్టుకోవటంవల్ల సులువయిపోయింది.

సినిమా రెండున్నర గంటల టయమూ సునీత సినిమా చూస్తోంటే, రాజారాం సునీతనే చూస్తోన్నాడు అతనికీ రోజెందుకో ఎంత కంట్రోల్ చేసినా మనసు అదుపులో వుండటంలేదు. పిచ్చికోతిలా గెంతులేస్తోంది.

అతని చేష్టల్ని భరిస్తూ, మధ్యమధ్య వారిస్తూ, సినిమా ముగించేసరికి బాగా విసుగెత్తిపోయింది సునీతకి. బయటకి రాగనే ఆ మాటే తమాషాగా రాజారాంతో అంటే తల వంచుకుని "సారీ సోనీ" అన్నాడతను.

సినిమానుంచి బయటకొచ్చాక ఆటో ఎక్కి, "హోటల్ సుజాత"కి పోనియ్యవోయ్ అన్నాడు కన్నడంలో.

"మళ్ళీ అక్కడికెందుకు రాజా! నన్ను బస్టాండులో వొదిలెయ్యి. హాస్టల్‌కి వెళ్ళిపోతాను నేను" అన్నది సునీత.

అంత త్వరగా సునీతని వదలిపోవాలని లేదా రోజు రాజారాంకి. "పోదువుగాన్లేవోయ్. కాఫీ తీసుకుని, నీ శారీ తీసుకుని వెళ్దువు. వచ్చి బస్టాండులో దిగబెడతాన్నేను" అన్నాడు పక్కనుంచి దూసుకుపోతున్న ట్రాఫిక్ వయిపు చూస్తూ. అతని చేతిలో నలిగిపోతున్న తన చేతిని విడిపించుకోలేక అసహాయంగా వుండిపోయింది సునీత.

కాఫీ తీసుకున్నాక రాజారాం గదికి వెళ్ళారు నిజానికా గది అతనొక్కడిదీ కాదు. మేనేజరు చుట్టాలబ్బాయి ఒక కాలేజి స్టూడెంటు కూడా అందులోనే వుంటాడు. అతను ఆ టయింలో సరిగ్గా కాలేజీకి సెలవలయి వూరికి వెళ్ళటంవల్ల సునీతను తీసుకు రాగల వీలు దొరికింది రాజారాంకి.

చీరతీసి మడిచి నీట్‌గా హేండ్‌బాగ్‌లో వేసుకుని జిప్ లాగి, రాజారాం వయిపు చూసింది సునీత వెళ్ళొస్తానన్నట్టుగా. బాగా అలసిపోయిన వాడిలా వాలుకుర్చీలో పడుకుని కాళ్ళు చాచుకుని ఇటే చూస్తున్నాడు రాజారాం.

పక్కనేవున్న మోడావయిపు చూపుతూ ఇలా వచ్చి కూచొమ్మని సౌంజ్ఞ చేశాడు సునీతకి.

అతని చేష్టలు, మాటలు సునీతలో బెరుకుని ఎక్కువ చేస్తున్నాయి. వచ్చి మోడా మీద కూచున్న సునీతని అదాటున తనమీద పడేలా లాక్కుని "ఈ రాత్రికిక్కడే వుండిపోవూ సోనీ?" అన్నాడు రహస్యం చెబుతున్నట్టుగా.

ఉలిక్కిపడింది సునీత తనని చుట్టివున్న అతని చేతుల్లో మామూలుగా కనిపించే ప్రేమ, ఆప్యాయతే కాకుండా ఏదో తెలీని ఆవేశం, తపన ఉన్నాయనిపించింది ఆమెకి.

ఎలాగయినా ఈ పరిస్థితిలోంచి బయటపడాలి అనుకుని, "ప్లీజ్ రాజూ— ఏమిటిది, నన్ను వదిలెయ్యరూ. ఇలాంటివన్నీ పెళ్ళికాకుండా నాకు నచ్చవు అని తెలుసుగా మీకు...." అంటోంటే ఆమె కంఠంలోంచి ఏడుపు వెలికొచ్చేస్తోంది.

"సోనీ డియర్, మనకిల్లు దొరికి పెళ్ళి చేసుకునేసరికి ముసిలాళ్ళమయి పోతాం. నన్ను కాదనకు" అని బతిమాలాడు.

ఆమెకంత బలమెక్కడ్నించి వచ్చిందో తెలీదు. గట్టిగా విదిలించి విడిపించుకుని, వెనుదిరిగి చూడకుండా వెళ్ళిపోయింది. అతను మొండిగా కావాలనుకుంటే విడిపించుకోగల బలం తనకు లేదనీ, తన తిరుగుబాటుని ఎదుర్కోలేకనే అతను కావాలని వదిలేశాడనీ ఆమెకి తెలుసు

బస్ ఎక్కి వెళ్ళే ఓర్పులేకపోయింది. ఆటోలో ఎక్కి హాస్టల్‌కి వెళ్ళిపోయింది. ఇందిర సినిమాకి వెళ్ళింది కాబోలు తలుపు తాళం పెట్టుంది. డూప్లికేటుతో తలుపు తీసుకుని వెళ్ళి ఒక్క వుదుటన మంచం మీదపడి వెక్కివెక్కి ఏడుస్తూ వుండిపోయింది.

(ఇంకా వుంది)